జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 42 ॥ శనివారం ॥ 11-7-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



11 జూలై 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - తె. 5:52 సూర్యాస్తమయం - సా. 6:50 తిథి ద్వాదశి రా. 2:02o వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం కృతిక ఉ. 11:00 వరకు తరువాత రోహిణి యోగం గండ రా. 12:00o వరకు కరణం కౌలవ మ. 3:42 వరకు తైతుల రా. 2:02o వరకు వర్జ్యం రా. 1:20 నుండి రా. 2:46 వరకు దుర్ముహూర్తం ఉ. 7:36 నుండి ఉ. 8:28 వరకు రాహుకాలం ఉ. 9:07 నుండి ఉ. 10:44 వరకు యమగండం మ. 1:58 నుండి మ. 3:36 వరకు గుళికాకాలం తె. 5:52 నుండి ఉ. 7:29 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:16 నుండి తె. 5:04 వరకు అమృత ఘడియలు ఉ. 8:52 నుండి ఉ. 10:19 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:55 నుండి మ. 12:47 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున






# ప్రధానితో ద్వైపాక్షిక భేటీ..


# వాణిజ్యంపై కీలక చర్చలు

### నాలుగు దశాబ్దాల తర్వాత పర్యటన

మూడు దేశాల పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం న్యూజిలాండ్‌లో అడుగుపెట్టారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా పర్యటనలను ముగించుకుని ఆక్లాండ్ చేరుకున్న ఆయనకు న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు. - ఆక్లాండ్, జూలై 10

## చెన్నైలో బిగ్‌బాష్ తొలి విదేశీ మ్యాచ్





లోపలి పేజీల్లో..



రైతు భరోసా చివరి విడతగా రూ.1,009 కోట్ల విడుదల

# రైతు సంక్షేమమే మా ధ్యేయం

### వ్యవసాయాన్ని పండుగగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం: ముఖ్యమంత్రి

### 73 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

### రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడటమే ప్రజా ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న ఆయన, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని దండగగా కాకుండా పండుగగా మార్చాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం చివరి విడత కింద 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,009.15 కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అలాగే రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాల జారీ కార్యక్రమాన్ని సభా వేదికగా ప్రారంభించారు. - ఖమ్మం, జూలై 10



## కవిత వ్యాఖ్యలతో అసలు విషయం బయటపడింది

### ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 10 :** కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ల నుంచి బీఆర్ఎస్‌కు రూ. 1,400 కోట్లు అందాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కే. కవిత చేసిన వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్టు వెనుక ఉన్న అసలు కథను బయటపెట్టా యని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడు తూ, కవిత చేసిన ఆరోపణలు మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రమాదకర స్థితిలో ఉండటానికి గల కారణాలను ప్రజలకు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని రెండు బ్యారేజీలను డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్)లో ఆమోదించిన స్థలం నుంచి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో నిర్మించారని ఉత్తమ్ ఆరోపించారు.



# సింగరేణి కార్మికుల కోసం పోరాటం

### భారత రాష్ట్ర సమితి నాయకురాలు కల్వకుంట్ల కవిత



సింగరేణి రెండో విడత బాయిబాట కార్యక్రమంలో భాగంగా భారత రాష్ట్ర సమితి నాయకురాలు కల్వకుంట్ల కవిత మణుగూరులోని పీకే ఓపెన్‌కాస్ట్-2 గనిని సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తమ పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లెక్సీలను కూడా పోలీసులు తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేసినప్పటికీ కార్మికుల హక్కుల కోసం చాలామంది మాట్లాడటం లేదని, అయితే కార్మికుల కోసం కొందరు యూనియన్ నాయకులు మాత్రమే పోరాడుతున్నారని అన్నారు.

- మణుగూరు, జూలై 10

# హైదరాబాద్‌లో కండౌ ఏఐ



### కేటీఆర్ ప్రారంభోత్సవం

స్విట్జర్లాండ్‌కు చెందిన కండౌ ఏఐ సంస్థ భారత కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రారంభించారు. ప్రపంచ మార్కెట్ కోసం తదుపరి తరం కృత్రిమ మేధ, అర్థవాహక సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుంది. తెలంగాణకు చెందిన సృజన్ లింగా సహ వ్యవస్థాపకుడిగా ఉన్న కండౌ ఏఐ, ప్రపంచ ప్రఖ్యాత పెట్టుబడిదారుల నుంచి 225 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించింది.

- హైదరాబాద్, జూలై 10

2





# బోనాలకు ఏర్పాట్లు



### శాఖల సమన్వయానికి ఆదేశాలు: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్‌లో నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా-జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గోల్కొండ కోటలోని జగదాంబిక మహంకాళి ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఆమె, ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. - హైదరాబాద్, జూలై 10

# నేటి రాశి ఫలాలు

**మేషం :** శుభఫలితాలు కనిపిస్తున్నాయి. ప్రారంభించిన పనులు సాఫీగా పూర్తవుతాయి. మీ నిర్ణయాలు విజయానికి దారి తీస్తాయి. కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. గురు ధ్యానం శుభప్రదం.

**వృషభం :** అనుకూలమైన రోజు. పనుల్లో ఆశించిన పురోగతి ఉంటుంది. దైవబలం మీకు తోడ్పడుతుంది. అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తవుతాయి. శ్రీలక్ష్మీదేవిని దర్శించుకోవడం శ్రేయస్కరం.

**మిథునం :** చక్కని ఫలితాలు పొందుతారు. ప్రారంభించిన పనులు విజయవంతం అవుతాయి. తోటివారి ప్రోత్సాహం లభిస్తుంది. గౌరవం, గుర్తింపు పెరుగుతాయి. సూర్య నమస్కారాలు చేయండి.

**కర్కాటకం :** పట్టుదలతో ముందుకు సాగితే మంచి ఫలితాలు పొందుతారు. ప్రణాళికాబద్ధంగా పనులను పూర్తి చేయండి. దగ్గర వారి సహకారం లభిస్తుంది. దైవనామస్మరణ మనోబలాన్ని పెంచుతుంది.

**సింహం :** ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయి. కుటుంబ విషయాల్లో సహనంతో వ్యవహరిస్తే మేలు జరుగుతుంది. నవగ్రహ ధ్యానం శుభప్రదం.

**కన్య :** అనుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. పనుల్లో పురోగతి ఉంటుంది. ఒక శుభవార్త ఆనందాన్ని కలిగిస్తుంది. ఖర్చుల్లో కాస్త నియంత్రణ పాటించండి. శ్రీఆంజనేయస్వామి ఆరాధన మేలు చేస్తుంది.

**తుల :** శుభప్రదమైన రోజు. ఉద్యోగ, వ్యాపారాల్లో అభివృద్ధి కనిపిస్తుంది. బాధ్యతలను సమర్థంగా నిర్వహించి ప్రశంసలు పొందుతారు. మానసిక ధైర్యం పెరుగుతుంది. శ్రీసుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించండి.

**వృశ్చికం :** సహనంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు పొందుతారు. బంధువులతో సౌమ్యంగా మాట్లాడండి. పనుల్లో వచ్చిన సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తారు. ఖర్చులను నియంత్రించండి. నవగ్రహ శ్లోకాలు చదవండి.

**ధనుస్సు :** విజయం మీకు అనుకూలంగా ఉంది. ప్రారంభించిన పనులు ఆశించిన విధంగా పూర్తవుతాయి. ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. విష్ణు సహస్రనామం పారాయణం శుభప్రదం.

**మకరం :** శుభఫలితాలు లభిస్తాయి.పనులు అనుకున్న సమయానికి పూర్తవుతాయి. ఆర్థికంగా లాభం ఉంటుంది. ఆనందకరమైన వాతావరణం నెలకొంటుంది. ఖర్చుల్లో జాగ్రత్త పాటించండి. శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించండి.

**కుంభం :** అభివృద్ధికి అనుకూలమైన రోజు. ఉద్యోగ, వ్యాపారాల్లో మంచి పురోగతి ఉంటుంది. శుభవార్తలు మీ ఉత్సాహాన్ని పెంచుతాయి.పెద్దల సలహా మీ విజయానికి దోహదపడుతుంది. శ్రీలక్ష్మీ అష్టోత్తరం చదవండి.

**మీనం :** పట్టుదలతో పని చేస్తే విజయాలు మీవే. తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉండి ఆలోచించి అడుగులు వేయండి. కుటుంబ సభ్యుల సలహా మేలు చేస్తుంది. నవగ్రహ ధ్యానం శుభఫలితాలను అందిస్తుంది.



## న్యూజిలాండ్‌లో మోదీ

**ఆక్లాండ్, జూలై 10 :** రెండు రోజుల పాటు కొనసాగే ఈ పర్యటనలో ప్రధాని మోదీ, న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానున్నాయి. ఇటీవల పురోగతి సాధించిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలకు ఈ పర్యటన మరింత ఊతమివ్వనుందని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. అలాగే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశమై వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. 'యాక్ట్ ఈస్ట్' విధానం, 'మహాసాగర్' దార్శనికతను మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యమని మోదీ తెలిపారు. స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో–పసిఫిక్ ప్రాంత నిర్మాణానికి భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చిలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి భారత పర్యటనతో ఏర్పడిన సానుకూల వాతావరణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశంగా ఈ పర్యటనను అభివర్ణించారు. అంతకుముందు ఆస్ట్రేలియా పర్యటనలో రక్షణ, సముద్ర భద్రత రంగాల్లో సహకారాన్ని విస్తరించడంతో పాటు, భారత్‌కు యురేనియం సరఫరాకు సంబంధించిన కీలక పౌర అణుఇంధన ఒప్పందంపై మోదీ సంతకం చేశారు. ఇండోనేషియా పర్యటనలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఆర్థిక సహకారానికి సంబంధించిన పలు ఒప్పందాలు కుదిరాయి.

## భారత్-ఆస్ట్రేలియా బంధం బలోపేతం

**మెల్‌బోర్న్, జూలై 9 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో మెల్‌బోర్న్‌లో గురువారం ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్-- ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిని ఇరు దేశాల నాయకులు సమీక్షించారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. వాణిజ్యం, పెట్టుబడులను మరింత పెంచేందుకు సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందాన్ని త్వరితగతిన పూర్తిచేసే దిశగా కలిసి పనిచేయాలని ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. ఈ ఒప్పందం అమ ల్లోకి వస్తే రెండు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలు మరింత విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అత్యవసర ఖనిజాలు, పునరుత్పాదక ఇంధనం, అణుశక్తి, ఆధునిక సాంకేతికత, విద్య, వాతావ రణ మార్పుల నివారణ వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో ఉమ్మడి భాగస్వామ్యం అవసర మని ఇరు నాయకులు అభిప్రాయపడ్డారు. రక్షణ, నౌకల నిర్మాణ రంగాల్లో కూడా పరస్పర సహకారాన్ని బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## హైదరాబాద్‌లో కండా ఏఐ

**హైదరాబాద్, జూలై 10** భారతదేశంలో తన చిప్ రూపకల్పన ప్రధాన కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంపిక చేసుకోవడం రాష్ట్ర సాంకేతిక రంగానికి మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రస్తుతం 150 మందికి పైగా ఇంజినీర్లు అత్యాధునిక చిప్ రూపకల్పనలో పనిచేస్తున్నారని సంస్థ వెల్లడించింది. కృత్రిమ మేధ, అర్ధవాహక రంగాల్లో ప్రపంచ స్థాయి పరిష్కారాల అభివృద్ధిపై ఈ బృందం దృష్టి సారించనుంది. హైదరాబాద్‌లోని నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, సాంకేతిక రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతిపై ప్రపంచ సంస్థలకు ఉన్న విశ్వాసానికి ఇది మరో నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. కండా ఏఐ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడం వల్ల యువ ఇంజినీర్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సంస్థ ప్రపంచ సాంకేతిక రంగంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రైతు సంక్షేమమే మా ధ్యేయం

**ఖమ్మం, జూలై 10** గత తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రంలోని 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసినట్లు వెల్లడించారు. గత 30 నెలల్లో రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటల బీమా, గిట్టుబాటు ధర, సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, పంట నష్టపరిహారం తదితర పథకాల ద్వారా వ్యవసాయ రంగంపై రూ.1.70 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం కింద మాత్రమే రూ.36,135 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ప్రతి నెల సగటున రూ.5,500 కోట్లను రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే సమయానికి తెలంగాణపై రూ.8.11 లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఎక్కడా ఆపలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా, కొత్తగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత 30 నెలల్లో రాష్ట్రంలో రూ.80 వేల కోట్ల విలువైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని, మొక్కజొన్న రైతుల కోసం రూ.3,504 కోట్లను విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. రైతుల కష్టానికి తగిన గౌరవం దక్కేలా, వ్యవసాయం లాభసాటిగా మారేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదు" అన్న పెద్దల మాటను గుర్తు చేస్తూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తెలంగాణలో ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, మహిళలు, విద్యార్థులు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు కేంద్రబిందువని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంత్రివర్గ సభ్యులంతా ప్రజల కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారని, తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ రైతు ఆశీర్వాద సభలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, వేలాది మంది రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల కోసం పోరాటం

**మణుగూరు, జూలై 10** ఎన్ మైనస్, ప్రభుత్వ సెలవుల విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కార్మికులకు నష్టం జరిగిందని తెలిసిందని, ఆ విషయంలో కార్మికులకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్న విధంగానే ఆ సౌకర్యాలు కొనసాగించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న సుమారు మూడు వేల ఉద్యోగాలను ఆధారిత నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య బోర్డు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఆధారిత నియామకాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలియాస్ పేర్ల సమస్యతో వేలాది మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు. విజిలెన్స్ కేసులతో కార్మికులను వేధించడం సరికాదని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వం మరిన్ని బొగ్గు గనులను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కవిత కోరారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వారి హక్కులు, సంక్షేమం కోసం అవసరమైతే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.



## బోనాలకు ఏర్పాట్లు: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూలై 10 :** ఈ సందర్భంగా బోనాల జాతర పోస్టర్, బ్రోచర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక సదుపాయాలు, ప్రత్యేక బస్సులు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై 16న లంగర్‌హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే తొలి బోనం, తొట్టెల ఊరేగింపు, రథోత్సవం, మెట్ల పూజకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి నిర్ణీత తేదీల్లో జరిగే అన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేవాలయ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ మరుగుదొడ్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, అత్యవసర అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, ఎత్తైన దీప స్తంభాలు, సూచిక బోర్డులు, విశ్రాంతి షెడ్లు తదితర సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. బోనాల ఉత్సవాల సమయంలో దైవ సేవకు అంకితమైన శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేకంగా సహకరించాలని మంత్రి సూచించారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. అవసరమైతే పోలీసు నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని మంత్రి పేర్కొన్నారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని సంతృప్తిగా ఇళ్లకు చేరేలా ప్రభుత్వం అన్ని విధాలా ఏర్పాట్లు చేస్తోందన్నారు. సమావేశం అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జగదాంబిక మహంకాళి అమ్మవారిని ప్రార్థించారు.

## కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

### తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

**చెన్నై, జులై 9 :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ శుక్రవారం కరూర్ జిల్లాలో పర్యటించనున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 27న జరిగిన ఘోర తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సహాయ కార్యక్రమాలను అమలు చేస్తూ బాధిత కుటుంబాలకు భరోసా కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొక్కిసలాటలో మృతిచెందిన బాధితుల్లో 32 కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులను సీఎం విజయ్ స్వయంగా అందజేయనున్నారు. కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నియామక ఉత్తర్వుల పంపిణీతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు కూడా సహాయం అందించనున్నారు. ఈ పర్యటనలో మొత్తం 41 బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోనున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయంపై హామీ ఇవ్వనున్నారు. బాధితుల పునరావాసం, ఉపాధి, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.




## వెనుకబడిన వర్గాలకే మా తొలి ప్రాధాన్యం: కవిత

**అశ్వారావుపేట, జూలై 10 :** అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట మండలం కొత్తగంగారం నాయకపోడ్ గూడెంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పర్యటించి గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, నాయకపోడ్ సమాజానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం చేయడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే తెలంగాణ రక్షణ సేనను స్థాపించినట్లు తెలిపారు. పాత రాజకీయాలకు భిన్నంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అణగారిన వర్గాల అభ్యున్నతే పార్టీ సిద్ధాంతమని చెప్పారు. ముఖ్యంగా ఆదివాసీలు, గిరిజనులు, ఎస్సీలు, మైనారిటీలు, మహిళలు, యువతకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. నాయకపోడ్ సమాజం ఇప్పటికీ తమ గుర్తింపు కోసం పోరాడాల్సిన పరిస్థితి దురదృష్టకరమని కవిత అన్నారు. జనాభా లెక్కల్లో కూడా తమ జాతికి సరైన గుర్తింపు లేదని స్థానికులు చెబుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి జాతికి తన అస్థిత్వం, గౌరవం ఉండాలని చెప్పారు. నాయకపోడ్ సమాజం నుంచి ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు రావాల్సిన అవసరం ఉందని, తమ పార్టీ నుంచే ఆ ప్రక్రియకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.

# శ్వేత సంపాదకీయం

**శనివారం 11-7-2026**

# ఎత్తిపోతల పంచాయితీ!

కాళేశ్వరంపై దాగుడు మూతలు కొనసాగుతున్నాయి. ఎవరిది నిజం అన్నది తేలడం లేదు. అధికార కాంగ్రెస్ కాళేశ్వరం పనికిరాదని, నీరు ఎత్తిపోయడానికి లేదని చెబుతోంది. చెరువులు కుంటలు నింపాలంటే ఎత్తిపోయాల్సిందే అని విపక్ష బిఆర్ఎస్ వాదిస్తోంది. సందట్లో సడేమియ్యాలా బిజెపి గోడవాటం వాదనలు చేస్తోంది. ఇందులో ఎవరు నిజం..ఎవరు అబద్దం అన్నది తేలాల్సి ఉంది. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడంలో ఉన్న ఇబ్బందులు, కష్టనష్టాలను నిపుణుల కమిటీ తేల్చాల్సి ఉంది. ఎందుకంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడ లేకుండా పోయింది. జలాశయాలు వట్టిపోయాయి. ఎస్సారెస్పీ సహా గోదావరి బేసిన్‌లోని ప్రతి జలాశయం ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. వానలు కురిసే అవకాశమూ తక్కువగానే ఉన్నది. ఎగువ నుంచి వరద వచ్చే ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ క్రమంలో కన్నెపల్లిలో పంప్‌లను ఆన్ చేసి నీటిని లిఫ్ట్ చేస్తే తద్వారా ఎల్లంపల్లి సహా మధ్యమానేరు, దిగువ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, మల్కపేట తదితర రిజర్వాయర్లను నింపుకోవచ్చని బిఆర్ఎస్ వాదిస్తోంది. అదే విధంగా దేవాదుల నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా రేవంత్ సర్కార్ నీటిని లిఫ్ట్ చేయడం లేదని కూడా హరీస్ రావు అన్నారు. కేవలం ఎన్డీఎస్ఏ నివేదికలను సాకుగా చూపుతూ ప్రాణహిత జలాలను ఒడిసిపట్టకుండా దిగువకు వదిలిపెడుతున్నట్లు ఆరోపిస్తున్నారు.. కేవలం ఏపీలోని కృష్ణా డెల్టా కోసమే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రాజెక్టులను పడావు పెడుతున్నారని ఆరోపించారు కూడా. అయితే ఇందులో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది. దీనిని ఎవరు తేల్చాలన్నది ప్రజలకు తెలియదు. ప్రస్తుతం సర్కార్ వ్యవహరిస్తున్న తీరు సైతం అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపింగ్ స్టేషన్ల నుంచి నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టి, తద్వారా పంటలు.. రైతుల ప్రయోజనాలను కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం డిమాండ్ చేసింది.

బరాజ్‌ల్లో మినిమమ్ డ్రా డౌన్ లెవల్ మేరకు జలాలను నిల్వ చేయవచ్చని, తద్వారా ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశం లేదని స్పష్టంచేసింది. అదీగాక ఎస్సారెస్పీ ఎగువన, దిగువన ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం వరకు వరదనే లేకుండా పోయింది. కానీ మేడిగడ్డ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి ప్రవాహం కొనసాగుతున్నది. మరోవైపు కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటర్ల ద్వారా రోజుకు 2 టీఎంసీలను ఎత్తిపోసుకొనే సామర్థ్యమున్నది. మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎల్ నినో నేపథ్యంలో అప్పుడే ఎత్తిపోతలను ప్రారంభించింది. గోదావరిలో వస్తున్న వరదను ఉపయోగించుకుని కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నది. పోలవరం డ్యామ్ పూర్తయ్యే వరకు కుడికాలువ ద్వారా గోదావరి జలాలను తరలించేందుకుని ఏలూరు జిల్లాలో పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్‌ను ఏపీ గతంలోనే చేపట్టింది. రోజుకు 8,500 క్యూసెక్కుల జలాలను గోదావరి నుంచి లిఫ్ట్ చేసి కుడికాలువ ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు 80 టీఎంసీల మేరకు సాగునీటిని అందించడం ప్రధాన లక్ష్యం. అదేవిధంగా పోలవరం కుడికాలువకు సమాంతరంగా తాడిపూడి కెనాల్‌ను సైతం ఎపి నిర్మించింది. తాడిపూడి లిఫ్ట్ ద్వారా ఇక్కడా 1,400 క్యూసెక్కులను తరలించే ఏర్పాట్లు చేసింది. ఈ రెండు కాలువల ద్వారా గోదావరి జలాలను మళ్లిస్తున్నది. ప్రస్తుతం సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పొరుగున ఏపీ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి లిఫ్ట్‌లను ప్రారంభించింది. సామర్థ్యం మేరకు గోదావరి జలాలను ఎత్తి పోసేందుకు సిద్ధమైంది.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాలు పడటం లేదని,మరోవైపు కేంద్ర జలసంఘం తాజా నివేదిక ప్రకారం రాష్ట్రంలోని పెద్ద ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయి కంటే సుమారు 16-46 శాతం తకువగా ఉన్నాయని వివరించారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రాణహిత నది మాత్రమే ఎల్లప్పుడూ ప్రవహించేనది.

రాష్ట్రంలో నీరు లేని పరిస్థితిలోనూ ప్రాణహిత-గోదావరిలో వినియోగయోగ్య మైన వరద ప్రవాహాలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించు కోవడం అత్యంత సమంజసమని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాణహితలో వరద నీటిమట్టం మేడిగడ్డ ఎండీడీఎల్ కంటే ఎత్తుగా కొనసాగుతున్నంతకాలం, మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌స్టేషన్ నీటిని లిఫ్ట్ చేసి, అన్నారం, సుందిల్ల బరాజ్‌లను ఎండీడీఎల్ స్థాయిల వద్దే కొనసాగిస్తూ, నీటిని ఎల్లంపల్లి వరకు తరలించ వచ్చని, అది హైడ్రాలిక్‌పరంగా స్థిరమైన, నమ్మకమైన విధానమని విశ్రాంత ఇంజనీర్లు స్పష్టంచేశారు. గత వరద అనుభవాల ప్రకారం, సాంకేతిక నియమాలకు లోబడి, జాగ్రత్తతో, సురక్షిత పద్ధతుల్లో లిఫ్టులను నడిపితే గ్రామాల ముంపు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం వంటి ప్రమాదాలు లేకుండానే నీటి పంపింగ్ వ్యవస్థను సఫలీకృతంగా వినియోగించుకోవచ్చని విశ్రాంత ఇంజనీర్లు చెబుతున్నారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఎల్ నినో సంక్షోభం నేపథ్యంలో పంటలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా గోదావరిలో వచ్చే వరదనీటిని కాపాడుకోవాలి. అది ఎలా చేస్తారన్నది ఆలోచన చేయాలి. ప్రస్తుత దుర్భర పరిస్థితుల్లో సాగు,తాగునీటి అవసరాల కోసం అత్యసవర కార్యాచరణ సిద్దం చేయాలి. అదికూడా యుద్ధప్రాతిపదిక సాగాలి. అప్పుడే మనకు నీటి కష్టాలు తీరుతాయి. పదేపదే విమర్శలతో కాలయాపన చేయడం కూడా మంచిది కాదు. ప్రజల, రైతుల ప్రయోజనం దృష్ట్యా కార్యరంగం లోకి దిగాల్సి ఉంది.



# స్వప్రయోజనాలే కేబినెట్ అజెండా

**హామీలపై కాదు.. సోషల్ మీడియాపైనే చర్చ**

**వ్యక్తిత్వ హననంలో ముందున్నది చంద్రబాబే**

**మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడి**

తాడేపల్లి, జూలై 10: రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాలపై చర్చించాల్సిన కేబినెట్ సమావేశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రహసనంగా మార్చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రాష్ట్రంలో జరుగుతున్న వరుస హత్యలు, శాంతిభద్రతల పరిస్థితిపై చర్చించకుండా, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికే కేబినెట్‌ను ఉపయోగిస్తున్నారని విమర్శించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేబినెట్ సమావేశాల్లో ప్రజా సమస్యల కంటే పోర్టులు, భూములను తమ అనుచరులకు కట్టబెట్టడం, రాజకీయ కక్షసాధింపు, "రెడ్‌బుక్ రాజ్యాంగం" అమలుపై మాత్రమే చర్చ జరుగుతోందని అంబటి ఆరోపించారు. కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో ఐదుగురు గైర్హాజరు కావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్లు వంటి ఎన్నికల హామీలపై ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదని, ప్రజలను పూర్తిగా నిరాశపరిచారని అన్నారు.

సోషల్ మీడియా పేరుతో ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ నేతలు, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతోందని అంబటి విమర్శించారు. ఇప్పటికే సోషల్ మీడియా పోస్టుల పేరుతో 1,549 కేసులు నమోదు చేసి, 1,044 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి సోషల్ మీడియాను అణిచివేయాలని చూస్తోందని, అదే సమయంలో టీడీపీ సోషల్ మీడియా ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కృష్ణలంక సాయికృష్ణ లాకప్ మరణం, క్రాంతికుమార్ ఆత్మహత్య, మాల గంగమ్మ, కళావతమ్మ మరణాలు, పెనుమాక ఘటన వంటి తీవ్రమైన అంశాలపై కేబినెట్‌లో చర్చించలేదని అంబటి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేసిన వారిపై చర్యలు లేకపోయినా, తమపై మాత్రం అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్న రావణ్‌పై యూఏపీఏ చట్టం ప్రయోగించడాన్ని తప్పుబట్టిన ఆయన, బాధితులకు న్యాయం జరిగే విషయంలో మాత్రమే వైఎస్సార్‌సీపీ న్యాయ సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరచూ కేబినెట్ సమావేశాలకు గైర్హాజరవుతున్న విషయంపై వివరణ ఇవ్వాల్సింది ఆయనేనని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# ఉత్తరాదిని వణికిస్తున్న భారీ వర్షాలు

**కొండచరియలు విరిగిపడి పలువురు మృతి!**

**హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో స్తంభించిన జనజీవనం**

**ఉత్తరప్రదేశ్‌కు ఐఎండీ 'రెడ్ అలర్ట్' హెచ్చరిక**

న్యూఢిల్లీ, జులై 10: ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతూ తీవ్ర బీభత్సం సృష్టిస్తున్నాయి. నదులు, వాగులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తుండగా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో సంభవించిన కొండచరియల విలయానికి పలువురు ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధాని దిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏకంగా 160 మిల్లీమీటర్లకు పైగా రికార్డు స్థాయి వర్షపాతం నమోదు కాగా, సూరత్‌లో రహదారులు జలమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాఖండ్‌లో శుక్రవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. అక్కడ అలకనంద, మందాకిని నదులు ఉగ్రరూపం దాల్చడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు; ముందుజాగ్రత్తగా రుద్రప్రయాగ్ జిల్లాలోని పాఠశాలలను మూసివేశారు. కాగా, ఉత్తరకాశి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో గంగోత్రి హైవే పూర్తిగా మూసుకుపోయి, వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రసిద్ధ చార్‌ధామ్ యాత్రకు కొన్ని గంటలపాటు తీవ్ర అంతరాయం కలిగింది.

మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌లో కురిసిన కుంభవృష్టి వానలు జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపజేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 75 ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోగా, 29 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది. ఇదిలా ఉండగా, పొరుగు రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ క్రమంలోనే ముందస్తు జాగ్రత్త చర్యగా గాజియాబాద్, మేరఠ్, హాపూర్, బులంద్‌షహర్, బాఘ్‌పత్, ముజఫర్‌నగర్, మరియు మొరాదాబాద్ జిల్లాల్లోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ స్థానిక అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.


విదేశాల్లో స్థిరపడాలనే మీ కల...

సరైన మార్గదర్శకత్వంతో నిజం కావచ్చు

నేటి యువతలో విదేశాల్లో స్థిరపడి మెరుగైన ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ఆదాయం, ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలు పొందాలనే ఆకాంక్ష పెరుగుతోంది. ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలు నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు అనేక అవకాశాలను కల్పిస్తున్నాయి. అయితే విదేశీ ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలో విజయవంతం కావాలంటే సరైన అర్హత, సరైన సమాచారం మరియు నిపుణుల మార్గదర్శకత్వం అత్యంత అవసరం.

కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి దేశాలు అర్హత కలిగిన అభ్యర్థులకు **Permanent Residency (PR)** ద్వారా దీర్ఘకాలిక స్థిర నివాస అవకాశాలను అందిస్తున్నాయి. అదే విధంగా జర్మనీ **Opportunity Card** ద్వారా యూరప్‌లో ఉద్యోగాలను అన్వేషించి, అంతర్జాతీయ కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం లభిస్తోంది.

ఇమ్మిగ్రేషన్‌కు దరఖాస్తు చేసే ముందు అభ్యర్థి వయస్సు, విద్య, పని అనుభవం, భాషా నైపుణ్యం **(IELTS/PTE)**, వృత్తి మరియు ప్రస్తుత ఇమ్మిగ్రేషన్ విధానాలు వంటి అంశాల ఆధారంగా అర్హతను సమగ్రంగా అంచనా వేయడం చాలా ముఖ్యం. సరైన ప్రొఫైల్‌తో ముందుకు వెళితే విజయావకాశాలు మరింత మెరుగుపడతాయి.

**Exxeella Immigration Services** అభ్యర్థుల వ్యక్తిగత ప్రొఫైల్‌ను విశ్లేషించి, వారికి అనువైన ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని సూచిస్తుంది. కెనడా **PR,** ఆస్ట్రేలియా **PR,** జర్మనీ **Opportunity Card,** పూర్తి డాక్యుమెంటేషన్ సహాయం మరియు ప్రతి దశలో నిపుణుల మార్గదర్శకత్వంతో అభ్యర్థుల విదేశీ ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది.

విదేశాల్లో స్థిరపడటం అనేది కేవలం ఒక కల మాత్రమే కాదు---సరైన ప్రణాళిక, అర్హత మరియు విశ్వసనీయ మార్గదర్శకత్వంతో అది సాధ్యమయ్యే లక్ష్యం. మీ అర్హతను తెలుసుకుని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారా మీ అంతర్జాతీయ భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చు.

"మీ అర్హతే... మీ విదేశీ భవిష్యత్తుకు మొదటి అడుగు."



...సంప్రదించండి....

MD. జహంగీర్

Immigration Adviser

Exxeella

Immigration Services

89779 44266

jahangirmd@exxeella.com

www.exxeella.com



# దేవుడి భూమిపై మూడు దశాబ్దాల కబ్జా?

**గ్రామస్తుల ఫిర్యాదుతో రంగంలోకి మల్లన్న**

**33 ఎకరాల చెన్నకేశవస్వామి దేవస్థానం భూమిపై రెడ్డి కుటుంబం అక్రమ ఆధిపత్యమని ఆరోపణలు**

**ఎండోమెంట్ అధికారులపై కుమ్మక్కు ఆరోపణలు.. కబ్జా తొలగింపునకు పోరాడతానన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్/వనపర్తి, జూలై 10

వనపర్తి జిల్లా వీపనగండ్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానానికి చెందిన సుమారు 33 ఎకరాల విలువైన భూమి గత మూడు దశాబ్దాలుగా కబ్జాకు గురైందంటూ గ్రామస్తులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. టీఆర్పీ రాష్ట్ర నాయకుడు, మాజీ మావోయిస్టు పిట్టల శంకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు హైదరాబాద్‌లో మల్లన్నను కలిసి సమస్యను వివరించారు. గ్రామస్తుల కథనం ప్రకారం, దేవస్థాన భూమిలో సుమారు రెండు ఎకరాలు జూరాల కాలువ నిర్మాణంలో పోయగా, మిగిలిన దాదాపు 30 ఎకరాల భూమిని పుట్ట గంగిరెడ్డి (రిటైర్డ్ ఏఈ) కుటుంబం గత 30 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉంచుకుని వరి సాగు చేస్తోందని ఆరోపించారు. అదే భూమిలో ఉన్న నాలుగు ఎకరాల మామిడి తోటను కూడా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. దేవాలయానికి రావాల్సిన ఆదాయం దారి మళ్లిందని ఆరోపణ ఈ భూమి ద్వారా ప్రతి ఏడాది దేవస్థానానికి గణనీయమైన ఆదాయం రావాల్సి ఉన్నప్పటికీ, ఆలయ అభివృద్ధికి, నిత్యపూజలకు, అర్చకుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా చేరడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి ఆస్తిని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకుంటూ, సంబంధిత అధికారుల సహకారంతో అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రూ.27 లక్షల ఆదాయం వచ్చే భూమిని రూ.1.30 లక్షలకే ఒప్పందమా? గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఎండోమెంట్ శాఖ అధికారులతో కుమ్మక్కై గంగిరెడ్డి కుటుంబానికి మూడు సంవత్సరాలకు కేవలం రూ.1.30 లక్షలకే ఒప్పందం కుదిరిందని తెలిపారు. ప్రస్తుతం ఒక ఎకరానికి ఏడాదికి రెండు పంటల కలిపి సుమారు రూ.30 వేల వరకు కౌలు విలువ ఉందని, ఆ లెక్కన 30 ఎకరాలకు ఏడాదికి రూ.9 లక్షలు, మూడు సంవత్సరాలకు రూ.27 లక్షల వరకు ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ.1.30 లక్షలకు ఒప్పందం చేయడం వల్ల దేవస్థానానికి, ప్రభుత్వానికి భారీ నష్టం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని ఆవేదన ఈ అంశంపై ఎండోమెంట్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించినా, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా, జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. దేవస్థాన భూమిని కబ్జా నుంచి విడిపిస్తాం: మల్లన్న గ్రామస్తుల వినతిపై స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, దేవస్థాన భూములపై అక్రమాలను సహించబోమని స్పష్టం చేశారు. సంబంధిత ఎండోమెంట్ అధికారులతో వెంటనే మాట్లాడటంతో పాటు అవసరమైతే ఎండోమెంట్ శాఖ మంత్రిని కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. దేవస్థాన భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కబ్జాల నుంచి విడిపించి ఆలయానికి చెందాల్సిన హక్కులను పునరుద్ధరించేందుకు అవసరమైన పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టు ఎత్తం కృష్ణయ్య (జనార్ధన్), మాధాపురం మల్లయ్య, దండోరా జిల్లా కోశాధికారి నాగరాజు, అంబేద్కర్ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు గద్దాల రాముడు, గడ్డమీద గోపాల్, ముత్యాలు, ఎత్తం వెంకటేష్, ఎల్లన్న, అనుకాల రాముడు, కృష్ణ, ఆంజనేయులు, గంగులు, మహేష్, కత్తి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో కనీస వేతనాల అమలుకు చర్యలు తీసుకోవాలి: టీఆర్పీ

పెద్దపల్లి, జూలై 10



ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్ యాదవ్ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జశీనవ శీఅ ఔొస్త్రవం--2019తో పాటు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.6 (కార్మిక శాఖ), తేదీ 30-05-2026 ప్రకారం జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కనీస వేతనాలను జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాటించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ కేటగిరీల ఉద్యోగులకు నిర్ణయించిన కనీస వేతనాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో స్వీపర్లు, అటెండర్లు, ఆయాలు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, ఉపాధ్యాయులకు నెలకు రూ.6 వేల నుంచి రూ.10 వేల లోపే వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ ఉల్లంఘనలపై కార్మిక శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని పాఠశాల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగుల వేతనాలను బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించే విధానం, ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు, విద్యార్థులకు పుస్తకాలను బలవంతంగా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సతీష్ గౌడ్, అంతర్గాం మండల అధ్యక్షుడు దువ్వాసి నారాయణ, మండల ఉపాధ్యక్షుడు కంపెల్లి నర్సయ్య, నాయకుడు వెంగళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నేతల చేరికలతో టీఆర్పీకి ఊపు

హైదరాబాద్, జూలై 10



తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం రాజకీయ, సామాజిక కార్యక్రమాలు సందడిగా జరిగాయి. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు నాయకులు టీఆర్పీలో చేరగా, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ 43వ డివిజన్‌కు చెందిన తునికి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోకల ఈశ్వర్, దూడే శ్రీనివాస్, దడిగల రవీందర్, మినుముల భాస్కర్, నారగోని శేఖర్, భాస్కర్ తదితరులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. వారికి తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాధికార సాధనే టీఆర్పీ లక్ష్యమని, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సింగరేణి కాంట్రాక్ట్ లేబర్ పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడిపల్లి కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాషబోయిన రవికుమార్ మల్లన్నను కలిసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ అంశాలపై చర్చించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు టీఆర్పీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మల్లన్న హామీ ఇచ్చారు. ఇటీవల భువనగిరిలో నిర్వహించిన "రాజ్యాధికార సమరభేరి" మహాసభ విజయంపై బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ కొట్టె మల్లన్నను కలిసి అభినందించారు. లక్షలాది మంది ప్రజల భాగస్వామ్యంతో సభ చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని, బీసీ రాజ్యాధికార ఉద్యమానికి ఇది కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీ రాజ్యాధికార సాధన కోసం ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సంకూరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, దీఔఖ చైర్మన్ సంపత్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మల్లెల వీరనారాయణ, కోటేశ్వరరావు, మంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సూర్యాపేట, జూలై 10

జిల్లాలోని పెన్‌పహాడ్, గరిడేపల్లి, చింతల పాలెం కేజీబీవీ యంగ్ ఇండి యా ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ప్రవేశాల కోసం ఈ నెల 12న నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. పరీక్ష ఉదయం నిర్వహించబడుతుందని, హాల్ టికెట్లు పంపిణీ చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రా లకు చేరుకుని పరీక్షకు హాజరుకావాలని సూచించారు. అలాగే, తొలి సంవత్సరం మిగిలిన సీట్లకు ఈ నెల 16న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ నున్నట్లు డీఈఓ తెలిపారు.




## టీఆర్పీ గద్దె కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు

కామారెడ్డి, జూలై 10

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) గద్దె కూల్చివేత ఘటనపై పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టీఆర్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల హనుమాండ్లు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 5న భువనగిరిలో జరిగిన "రాజ్యాధికార సమరభేరి" సభకు లభించిన ప్రజాదరణను చూసి ఓర్వలేకే గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ టీఆర్పీ గద్దెను ధ్వంసం చేశారని ఆరోపించారు. సమీపంలో ఇతర పార్టీల గద్దెలు, జెండాలు ఉన్నప్పటికీ కేవలం టీఆర్పీ గద్దెనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులను సంప్రదించగా, కమిషనర్ సెలవులో ఉన్నారని, ఇన్‌చార్జి కమిషనర్‌కు కూడా ఈ విషయంపై సమాచారం లేదని చెప్పారని పేర్కొన్నారు. అధికారులకు తెలియకుండా ఇలాంటి ఘటన ఎలా జరిగిందో సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆకుల హనుమాండ్లు సూచించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు తాహెర్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బిడి రమేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట, జూలై 10

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ బి. ఆదినారాయణ తెలిపారు. సూర్యాపేట జిల్లాకు చెందిన అర్హులైన గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు జూలై 31, 2026 చివరి తేదీగా నిర్ణయించారు. ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026న నిర్వహించనుండగా, ఫలితాలను 2027 మార్చి లేదా ఏప్రిల్ నెలలో ప్రకటించనున్నారు. అర్హులైన విద్యార్థులకు సూర్యాపేట జిల్లాలోనే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.



## భువనగిరి సమరభేరి విజయానికి సహకరించిన వారందరికీ టీఆర్‌పీ కృతజ్ఞతలు

సంగారెడ్డి, జూలై 10

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడారు. భువనగిరిలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నిర్వహించిన "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన సంగారెడ్డి జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమరభేరి సభ ఇచ్చిన స్ఫూర్తితో పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేస్తూ, సామాజిక న్యాయం మరియు బీసీల రాజ్యాధికార సాధన లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నవాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, సంగారెడ్డి టౌన్ అధ్యక్షుడు రవి, సదాశివపేట మండల అధ్యక్షుడు గుంజారి శంకర్, మునిపల్లి మండల అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాధికార సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**శేరిలింగంపల్లిలో టీఆర్‌పీ కృతజ్ఞతల ప్రెస్‌మీట్**

శేరిలింగంపల్లి, జూలై 10

భువనగిరిలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభ విజయాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతమైన రాజకీయ చైతన్యంగా మలుచుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త గ్రామాలు, బస్తీల్లోకి వెళ్లి రాజ్యాధికార సిద్ధాంతాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. శుక్రవారం శేరిలింగంపల్లిలోని టీఆర్‌పీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కృతజ్ఞతల ప్రెస్‌మీట్‌లో పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి బంధారం నర్సయ్య గౌడ్ మాట్లాడారు. భువనగిరి రాజ్యాధికార సమరభేరి సభ విజయవంతం కావడానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మల్లన్న అభిమానులు, ప్రజలకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయాన్ని పార్టీ విస్తరణకు అవకాశంగా మలుచుకుని రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, వాసుకి, యాప్రాల్ రాజు, జహంగీర్, వనం పద్మ, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సభ విజయానికి ప్రజలే బలం: టీఆర్పీ హనుమకొండ నాయకులు

హనుమకొండ, జూలై 10

భువనగిరిలో నిర్వహించిన 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) హనుమకొండ జిల్లా నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రజల స్పందన తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది పలికిందని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికార సాధనే పార్టీ లక్ష్యమని, భువనగిరి సభకు లభించిన విశేష ప్రజాదరణ ఆ లక్ష్యానికి ప్రజల మద్దతును స్పష్టంగా చాటిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పుట్టా రాజు, జనార్ధన్, ఉపాధ్యక్షుడు ముడిదే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు శిఖరం అనిల్, బాల్నే జగన్మోహన్, మహిళా అధ్యక్షురాలు బాల్నే లక్ష్మి, పిట్టల రజిత, గడ్డ మాధవి, వింజమరి రమణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిద్దిపేటలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం

## మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, జూలై 10

రాష్ట్రంలో రైతులకు అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే దిశగా సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగును 50 వేల ఎకరాలకు విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి తెలి పారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్క న్నపేట మండలం జనగామ గ్రామంలో నిర్వహిం చిన మెగా ఆయిల్ పామ్ నాటే కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో సుమారు 14 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దానిని 50 వేల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వంటనూ నెలకు దేశంలో డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందని, దిగుమతులపై ఆధారపడకుండా దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ పంట ప్రారంభ సంవత్సరాల్లో కొంత ఓపిక అవసరమైనప్పటికీ, దీర్ఘకాలంలో రైతులకు అధిక లాభాలు అంది స్తుం దని చెప్పారు. తొలి నాలుగేళ్ల పాటు రైతు లకు ప్రభుత్వ సబ్సిడీ లతో పాటు రైతు భరోసా పథకం కింద కూడా ప్రయో జనాలు అందుతా యని వివ రించారు. వరిపంట తో పోలిస్తే ఆయిల్



పామ్‌కు తక్కువ నీరు అవసర మవుతుం దని, హుస్నాబాద్ సమీ పంలోనే ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఉండటం రైతులకు అదనపు ప్రయోజ నమని పేర్కొన్నారు. గతఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోయినా ప్రభుత్వం 25 శాతం అధికంగా వరి కొనుగోలు చేసిందని తెలిపారు. ప్ర స్తుతం గోదాములు ధాన్యంతో నిండిపోయా యని, బియ్యం ఎగుమతులపై ఆంక్షలు, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) పరిమిత కొనుగోళ్ల నేపథ్యంలో రైతులు అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. చెన్నూరు ప్రాంత రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్న మంత్రి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామా ల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ, ఒక గ్రామంలో 100 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు చేపడితే ఆ గ్రామానికి రూ.5 లక్షల ప్రోత్సా హక నగదు అందజేస్తామని ప్రకటించారు. వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మరో రూ.5 లక్షలు అందజే స్తానని ప్రకటించడంతో, అటువంటి గ్రామాలకు మొత్తం రూ.10 లక్షల ప్రోత్సాహకం లభించనుంది. కార్యక్ర మంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచిన రైతు సంపత్ను మంత్రులు ఘనంగా సన్మానించారు.



# ప్రభుత్వాన్ని బదనాం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

## పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, జూలై 10

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం సూర్యాపేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని రూ. 8.20 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాలన సాగిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించడంతో పాటు గతంలో పెం డింగ్‌లో ఉన్న బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేస్తోందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలి తాలు రాలేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఉంటే గ్రావిటీ ద్వారా నీరు అందేదని, అంచనాలను పెంచి మేడిగడ్డ వద్ద నిర్మించడం వల్ల సమ స్యలు తలెత్తాయని ఆరోపించారు. ప్రాజెక్టులోని లోపాలను సరిదిద్ది త్వరలోనే ప్రజల వినియోగానికి తీసుకొస్తామని చెప్పారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించిన రమేష్ రెడ్డి, కాళేశ్వరం అంశంపై కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు సొంతింటి కలను నెరవేరుస్తున్నామని తెలిపారు. సూర్యాపేట ప్రాంతానికి సాగునీరు కాళేశ్వరం వల్ల కాదని, జలయజ్ఞం కింద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారానే అందిందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్‌తో పాటు జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల మధుగౌడ్, ఉపేందర్, బాణాల వెంకన్న, కుంచం అంజయ్య, ధర్మానాయక్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఆర్టీసీ బస్సు చోరీ.. 21 కి.మీ ప్రయాణం తర్వాత ప్రమాదం


జనగామ, జూలై 10

జనగామలో మద్యం మత్తులో ఓ వ్యక్తి ఆర్టీసీ అద్దె బస్సును బస్టాండ్ నుంచి ఎత్తుకెళ్లి సుమారు 21 కిలోమీటర్లు నడిపిన ఘటన కలకలం రేపింది. చివరకు సింగరాజుపల్లి టోల్‌ప్లాజా సమీపంలో సిమెంట్ డివైడర్‌ను ఢీకొట్టడంతో బస్సు ఆగిపోయింది. ఈ ఘటన లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పోలీసుల వివరాల ప్రకారం, పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన జిట్టబోయిన వెంకన్న మద్యం మత్తులో జనగామ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన టీజీ ఎస్ఆర్టీసీ అద్దె బస్సును తెల్లవారుజామున తీసుకెళ్లాడు. డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సులోనే తాళాలు ఉంచి వెళ్లడంతో దీనిని అవకాశంగా తీసుకున్న నిందితుడు బస్సును సూర్యాపేట వైపు నడిపించాడు. సుమారు 21 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి టోల్‌ప్లాజా వద్ద బస్సు అదుపుతప్పి సిమెంట్ డివైడర్‌ను ఢీకొట్టింది. టోల్‌ప్లాజా సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని జనగామ పోలీసులకు అప్పగించారు. బస్సు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ నీటి హక్కులను ఏపీకి తాకట్టు పెడుతున్నారు

## మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జూలై 10



తెలంగాణకు చెందిన గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు వదిలేస్తూ, రాష్ట్ర రైతులను నీటి కొరతతో ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ ఉపనేత తన్నీరు హరీశ్ రావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో హరీశ్ రావు మాట్లాడుతూ, హామీలు తప్పడం, రాజకీయ వైఖరిని మార్చుకోవడం ముఖ్యమంత్రి రాజకీయ సంస్కృతి కావచ్చేమో గానీ, తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో అలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదన్నా రు. “ప్రమాణం చేసి ఒక మాట, ప్రమాణం చేయకుండా మరో మాట చెప్పే వ్యక్తిని నేను కాదు. మీ 20 ఏళ్ల రాజకీయ జీవితం, నా 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ప్రజలకు తెలుసు” అని వ్యాఖ్యానించారు. భద్రాచలంలో శ్రీరాముడి సాక్షిగా రైతు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించిన హరీశ్ రావు, ఖమ్మం జిల్లాలో కూడా రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందా అని నిలదీశారు. ప్రతి సభలో ముఖ్యమంత్రి ఆగ్రహంతో, రాజకీయ విమర్శలతో మాట్లాడుతున్నారని, “రాజకీయాల కు చివరి ఏడాది వరకు సమయం ఉంది” అని చెబుతూనే ఎందుకు ఈ ధోరణి కొనసాగుతోందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేస్తూ, కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గతంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు సుమారు 28 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకున్నాయని, ప్రస్తుతం కేవలం లక్ష క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉన్నప్పటికీ ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం ఎందుకని ప్రశ్నించా రు. కన్నెపల్లి పంప్‌హౌస్‌ను వెంటనే వినియోగించి, అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని ఎత్తిపోయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన నీటిపారుదల నిపుణులు చేసిన సూచనలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సాధించిన నీటి హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్తోందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో జరిగిన జల అన్యాయానికి మళ్లీ తలుపులు తెరుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు.



# ఆదర్శ గ్రామాలే లక్ష్యం.. మూడేళ్ల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

సూర్యాపేట: జూలై 11

గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గ్రామ పంచాయతీ–సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హుజూర్‌నగర్, సూర్యాపేట మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి, కొన సాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లోని సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీల ఆదాయ వనరులను పెంచేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, గ్రామ సభల్లో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కోసం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణను ఇంటి నుంచే ప్రారంభించాలని, తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయంగా నిర్వహించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు, సామాజిక ఇంకుడు గుంటలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. జీ రామ్ జీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల కోసం నిర్మిస్తున్న వీఓ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌లో జాప్యంపై ఈసీఐ సీరియస్

## పనితీరు సరిగా లేని ఈఆర్ఓలకు జీహెచ్ఎంసీ కమిషనర్ షోకాజ్ నోటీసులు

హైదరాబాద్, జూలై 10



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులను వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశించింది. డిజిటైజేషన్‌లో పనితీరు తక్కువగా ఉన్న ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు)కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కూడా సూచించింది. శుక్రవారం ఈసీఐ అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎస్ఐఆర్ పరి శీల కులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్యూ మరేషన్ ఫారాల డిజిటైజేషన్ పురోగతిని సమీక్షించింది. పెండింగ్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ నగరంలోని అన్ని ఈఆర్ఓలు, ఎన్నికల సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డిజిటైజేషన్ పురోగతి, ఎన్యూమరేషన్ ఫారాల పూర్తి, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ అమలు వంటి అంశాలపై సమీక్షించారు. సనత్‌నగర్, ముషీరాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిజిటైజేషన్ పనులు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత ఈఆర్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, పనితీరు మెరుగుపరచాలని తక్కువ పురోగతి ఉన్న అధికారులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిజిటైజేషన్ పనులను ఖచ్చితత్వంతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం లేదా జాప్యం సహించబోమని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# మల్లయ్య యాదవ్ ఆరోపణలు నిరాధారం: కాంగ్రెస్ నాయకులు

మునగాల జులై 10

కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి వేగంగా జరుగు తుండటాన్ని చూసి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిరాధార ఆరోపణలు చేస్తు న్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారిశెట్టి భాస్కర్ విమర్శించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోప ణలకు ఆధా రాలు ఉంటే ప్రజల ముం దుంచాలని సవాల్ విసిరారు. కోదాడలో రోడ్లు, తాగునీరు, గ్రామీణాభివృ ద్ధి, సంక్షేమ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై చేసిన ఆరోపణలను ఉపసం హరించుకుని కోదాడ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



# ముఖ్యమంత్రి స్వాగత ప్లెక్సీలో జగన్ ఫొటో.. ఖమ్మంలో కలకలం

ఖమ్మం, జూలై 10

ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీలో మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫొటో కనిపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారింది. ఖమ్మంలో నిర్వహించిన “రైతు ఆశీర్వాద సభ” సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకుల చిత్రాలతో పాటు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫొటో కూడా ఉండటాన్ని పలువురు గుర్తించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ ఘటన ఎలా జరిగిందనే అంశంపై స్థానికంగా చర్చ సాగుతోంది. ఫ్లెక్సీ రూపకల్పనలో జరిగిన పొరపాటా? లేక పాత డిజైన్‌ను సవరించకుండా ఉపయోగించడమా? అనే కోణాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయంపై నిర్వాహకులు లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక వివరణ వెలువ డలేదు.

# మహిళా న్యాయవాది గాదే రమాదేవికి ఘన నివాళి

సూర్యాపేట, జూలై 10



సూర్యాపేటలో సుదీర్ఘకాలం న్యాయ వాదిగా సేవలందించిన సీనియర్ మహిళా న్యాయవాది గాదే రమాదేవి శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కన్ను మూశారు. కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి న్యాయవాద వర్గాలను విషాదంలో ముంచెత్తింది. మహిళా న్యాయవాదులు ఎంతో పరిమితంగా ఉన్న కాలంలోనే న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టిన రమాదేవి, ముఖ్యంగా మహిళల హక్కులు, కుటుంబ వివాదాలు, సామా జిక న్యాయానికి సంబంధించిన అనేక కేసులను వాదిస్తూ విశిష్ట గుర్తింపు పొందారు. బాధిత మహి ళలకు న్యాయం చేయాలనే తపనతో ఆమె న్యాయసేవలను కొనసాగించారని సహ చర న్యాయవాదులు గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి పట్ల సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.



## కారుణ్య నియామకాలతో ముగ్గురు బాధిత కుటుంబాలకు ఊరట

**సూర్యాపేట: జూలై 11**

విధి నిర్వహణలో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు కారుణ్య నియామకాలు భరోసానిస్తాయని అన్నారు. అర్హతల ఆధారంగా జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లుగా నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న వారు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సూచించారు. ఉద్యోగ అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తుంగతుర్తిలో కాంగ్రెస్ కార్యకర్తలు సంయమనం పాటించాలి

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 10**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విభేదాల ప్రచారంపై భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించి సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య మనస్పర్ధలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోందని పేర్కొన్న ఆయన, ఎమ్మెల్యే మందుల సామేల్‌కు తనకు ఎలాంటి రాజకీయ విభేదాలు లేవని స్పష్టం చేశారు. తమ ఇద్దరికీ రాజకీయ నేపథ్యం లేకపోయినా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కున చేర్చుకుని గెలిపించారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకాల విషయంలో తాను ఎవ్వరినీ ప్రోత్సహించలేదని చామల వెల్లడించారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎవరిని కోరుకుంటే వారికి అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌కు సూచించానని, ఆయన తీసుకునే నిర్ణయానికి తాను వ్యతిరేకం కాదని చెప్పారు. తాను విదేశాల్లో ఉన్న సమయంలో మండల అధ్యక్షుల నియామకాల ప్రక్రియ జరిగిందని, దీనిపై పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తనకు ఫోన్ చేసి అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఆ విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లి, ప్రకటనను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరినట్లు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వస్థలం తిరుమలగిరి, తన స్వస్థలం శాలిగౌరారం మండలాలు తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయని గుర్తు చేసిన ఆయన, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ పరిశీలకులతో చర్చించి సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని చెప్పారు. మండల స్థాయిలో కార్యకర్తలకు ఎవరి పట్ల ఎక్కువ మద్దతు ఉంటే వారికే పదవులు ఇవ్వాలని సూచించారు. పదవుల కోసం రోడ్లపైకి వచ్చి గొడవలు పడితే ప్రజల్లో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. తుంగతుర్తి కాంగ్రెస్ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని అన్నారు. తాను ఏ వర్గానికి, ఏ కులానికి, ఏ మతానికి వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం చేయాలనే ఉద్దేశం లేదని చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో గెలిపించినందున అభివృద్ధి చేయడం తమపై ఉన్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.


## సుప్రీంకోర్టులో కలకలం.. సీజేఐపై దుర్భాషలు, కోర్టులో పత్రాలు విసిరిన పిటిషనర్

**న్యూఢిల్లీ, జూలై 10**

సుప్రీంకోర్టులో శుక్రవారం అరుదైన ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్వయంగా తన కేసును వాదిస్తున్న ఓ పిటిషనర్, విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కోర్టు హాల్‌లో కేసు పత్రాలను విసిరేయడంతో తీవ్ర కలకలం రేగింది. దీంతో భద్రతా సిబ్బంది వెంటనే జోక్యం చేసుకుని అతడిని కోర్టు హాల్ నుంచి బయటకు తీసుకెళ్లారు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం ఎదుట ఈ ఘటన చోటుచేసుకుంది. పిటిషనర్ ప్రవర్తనతో కొద్దిసేపు విచారణకు అంతరాయం ఏర్పడినా, పరిస్థితిని అదుపులోకి తెచ్చిన అనంతరం కోర్టు కార్యకలాపాలు యథావిధిగా కొనసాగాయి. ఈ ఘటనపై వెంటనే ధిక్కార చర్యలు తీసుకోకుండా, ఆ వ్యక్తి మానసికంగా కలత చెందినట్లు కనిపిస్తున్నందున సంయమనంతో వ్యవహరించాలని ధర్మాసనం నిర్ణయించినట్లు సమాచారం.

## సూర్యాపేట ఆసుపత్రి అభివృద్ధిపై మంత్రి దామోదరతో సర్వోత్తమ్ రెడ్డి భేటీ

**హైదరాబాద్, జూలై 10**



తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందుబాటు, అవసరమైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్వోత్తమ్ రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల మోడల్ కాలనీకి మరిన్ని వసతులు

**రూ.20 కోట్లతో పాఠశాల, అంగన్‌వాడీ, కమ్యూనిటీ హాల్ తదితర పనులకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన**



**హుజూర్‌నగర్, జూలై 10**

రాష్ట్రంలోనే ఒకే చోట అత్యధికంగా 2,160 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్‌లోని రామస్వామిగుట్ట వద్ద 110 ఎకరాల్లో రూ.125 కోట్లతో నిర్మిస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ మోడల్ కాలనీలో రూ.20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, పిల్లల ఆటస్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ నిర్మాణాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, కార్మికులకు శాశ్వత గృహాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయడం తన చిరకాల స్వప్నమని పేర్కొన్నారు. కాలనీకి అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కోసం ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేసి పనులు వేగంగా పూర్తి చేసిందని తెలిపారు. ప్రస్తుతం రూ.10 కోట్లతో 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో తెలంగాణ మోడల్ పబ్లిక్ బోర్డింగ్ స్కూల్ నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందులో హౌసింగ్ కాలనీతో పాటు హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన సుమారు 2,500 మంది పేద విద్యార్థులకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో విద్య అందించనున్నట్లు వెల్లడించారు. మిగిలిన రూ.10 కోట్లతో ఇతర సామాజిక మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాలనీలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి ఇంటిని అధికారులు పరిశీలించి పెండింగ్ పనులపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. అదనపు రహదారి నిర్మాణం, బయట అదనపు టాయిలెట్లు, బాత్రూములు, కాలనీ పచ్చదనం పెంపు, భవనాలకు మరో కోటింగ్ వేయడం వంటి సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, అర్హులకే ఇళ్లు కేటాయించాలని స్పష్టం చేశారు. ఎంపికలో అవినీతి లేదా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇళ్ల కేటాయింపు అనంతరం జనాభా ఆధారంగా వార్డుల పునర్విభజన చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి మాట్లాడుతూ, డ్యామ్ భద్రత, నాణ్యత నియంత్రణ నిపుణుల సూచనల మేరకు వచ్చే వేసవిలో మరమ్మతులు పూర్తి చేసి అనంతరం నీటిని నిల్వ చేసి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిలుకూరులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం

**ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల తీవ్ర ఖండన**

**చిలుకూరు, జులై 10:**



కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారులపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను చిలుకూరు మండల కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో ఉనికి కోసం ఆయన ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయ డం హాస్యాస్పదం. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా చిలు కూరులో మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.

రైతులపై మొసలి కన్నీరు: ప్రకృతి సహకరించక వర్షాలు పడకపోతే దాన్ని ప్రభుత్వానికి ఆపాదించడం విడ్డూరం. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తూ, రైతు పక్షపాతినని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంది. కక్షసాధింపు కాదు, చట్టపరమైన చర్యలే:లి గత ప్రభుత్వంలో లాగా ఇష్టారాజ్యంగా అక్రమాలు చేస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరు. పోలీసులు చట్టపరంగా తీసుకునే చర్యలను కక్షసాధింపు అనడం తప్పు చేసిన వారిని వెనకేసు కురావడమే. గంజాయి బీఆర్ఎస్ పాపమే:లి కోదాడలో గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది గత పాలకులే. ఈరోజు ఆ మహమ్మారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది.

బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ చిలుకూరు అధ్యక్షులు లికిత వెంకన్న ,లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిహనుమంతరావులి మరియు చిలుకూరు మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

**సూర్యాపేట, జూలై 10**




రాష్ట్ర విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను సూర్యాపేట జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ--ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు అందించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయడంతో పాటు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యార్థులకు ఉచిత రవాణా, బస్ పాసులు, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు, విద్యాహక్కు చట్టం కింద 25 శాతం ఉచిత ప్రవేశాలు, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఎన్నికల హామీలైన విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌లు అమలు చేయాలని, ఎన్ఈపీ--2020 అమలును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ నాయకులు పులుసు శ్రవణ్, వంశీ, బన్నీ, అరుణ్, పవన్, సాయి, నాగేష్, పులుసు శ్రవణ్, నారాయణ రెడ్డి, ఆకారపు సాయి, జి. రాజు, ఖాజా, కన్ని, బహదూర్, నాని తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లలో రికార్డు పెరుగుదల.. ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కోదాడ, జూలై 10**



కోదాడ మండలంలోని బాలాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన ఆయన విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రెండో, మూడో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ ఆల్ఫాబెట్లు, తెలుగు గుణింతాలను బోర్డుపై రాయించి చదివించారు. అలాగే ఇంగ్లీష్ పాఠ్యపుస్తకంలోని పాఠాలను కూడా చదివించారు. చిన్నారులు ఎలాంటి తడబాటు లేకుండా స్పష్టంగా చదవడం కలెక్టర్‌ను ఆకట్టుకోగా, వారి ప్రతిభపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యాసంవత్సరంలో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచాలని జిల్లా వ్యాప్తంగా లక్ష్యాన్ని నిర్దేశించిన విషయం తెలిసిందే. అయితే బాలాజీనగర్ ఎంపీపీఎస్‌లో గత ఏడాది 42 మంది విద్యార్థులు ఉండగా, ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా 34 మంది చేరడంతో అడ్మిషన్లు గణనీయంగా పెరిగాయి. నిర్ణయించిన లక్ష్యాన్ని మించి సుమారు 40--50 శాతం అదనపు ప్రవేశాలు నమోదు కావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులకు షేక్‌హ్యాండ్‌తో అభినందనలు పాఠశాలలో నమోదైన అడ్మిషన్ల పెరుగుదల, విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ కలెక్టర్‌ను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందానికి స్వయంగా షేక్‌హ్యాండ్ ఇచ్చి అభినందించారు. "చాలా కష్టపడి పనిచేస్తున్నారు.. ఇదే ఉత్సాహంతో కొనసాగించండి" అంటూ వారిని ప్రోత్సహించారు.

అనంతరం అదే ప్రాంగణంలోని ఉన్నత పాఠశాలను కూడా సందర్శించిన కలెక్టర్ అక్కడి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు.




# విదేశీ వైఫల్యాలకు ఐపీఎల్ ప్రభావమేనా?

**సామాజిక మాధ్యమాల్లో అభిమానులు, మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు జట్టు ఆటతీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దేశీయ లీగ్‌లో బ్యాటర్లకు అనుకూలించే మైదానాలు, పరిస్థితుల కారణంగా విదేశీ పిచ్‌లపై భారత ఆటగాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.**


ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో భారత ట్వంటీ-20 జట్టు వరుస పరాజయాలు చవిచూడటంతో జట్టు ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో అభిమానులు, మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు జట్టు ఆటతీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దేశీయ లీగ్‌లో బ్యాటర్లకు అనుకూలించే మైదానాలు, పరిస్థితుల కారణంగా విదేశీ పిచ్‌లపై భారత ఆటగాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దేశీయ లీగ్‌లో ఎక్కువగా భారీ స్కోర్లకు అనుకూలించే పిచ్‌లపై ఆడటానికి అలవాటు పడిన బ్యాటర్లు విదేశాల్లో బంతి స్వింగ్, బౌన్స్, సీమ్ కదలికలను సమర్థంగా ఎదుర్కోలేకపోతున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బంతిని ఓపికగా ఎదుర్కొని ఇన్నింగ్స్‌ను నిర్మించాల్సిన పరిస్థితుల్లో కూడా దూకుడుగా షాట్లు ఆడేందుకు ప్రయత్నించడం వికెట్లను త్వరగా కోల్పోవడానికి కారణమవుతోందని అభిప్రాయపడుతున్నారు. సాంకేతిక నైపుణ్యాల కంటే దూకుడు ఆటకే ప్రాధాన్యం పెరగడం కూడా భారత జట్టుకు ప్రతికూలంగా మారుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. విదేశీ గడ్డపై నాణ్యమైన వేగ బౌలింగ్‌ను ఎదుర్కొనే సమయంలో రక్షణాత్మక ఆటలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, క్రీజులో ఎక్కువసేపు నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. జట్టు ఎంపికలో కూడా కేవలం దేశీయ లీగ్ ప్రదర్శనలనే ప్రమాణంగా తీసుకోకుండా, క్లిష్ట పరిస్థితుల్లో రాణించే సామర్థ్యం, విదేశీ పిచ్‌లపై నిలకడగా ఆడే నైపుణ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని మాజీ ఆటగాళ్లు, అభిమానులు సూచిస్తున్నారు.

# చెన్నైలో బిగ్‌బాష్ తొలి విదేశీ మ్యాచ్

**క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించిన వివరాల ప్రకారం డిసెంబర్ 12న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో ఈ చారిత్రాత్మక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టు, పెర్త్ స్కార్చర్స్‌తో తలపడనుంది. ఈ పోరులో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ హోం జట్టుగా బరిలోకి దిగనుండటం విశేషం. విదేశీ దేశీయ క్రికెట్ లీగ్‌కు చెందిన అధికారిక మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడం మరో ప్రత్యేకతగా నిలిచింది.**







ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆదరణ పొందిన లీగ్‌లలో ఒకటైన ఆస్ట్రేలియా బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో తొలిసారిగా విదేశీ గడ్డపై అధికారిక మ్యాచ్‌ను నిర్వహించనుంది. బిగ్‌బాష్ లీగ్ 2026-27 సీజన్‌కు సంబంధించిన ప్రారంభ మ్యాచ్‌ను తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మెల్‌బోర్న్‌లో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించిన వివరాల ప్రకారం డిసెంబర్ 12న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో ఈ చారిత్రాత్మక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్ జట్టు, పెర్త్ స్కార్చర్స్‌తో తలపడనుంది. ఈ పోరులో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ హోం జట్టుగా బరిలోకి దిగనుండటం విశేషం. విదేశీ దేశీయ క్రికెట్ లీగ్‌కు చెందిన అధికారిక మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడం మరో ప్రత్యేకతగా నిలిచింది. ఈ మ్యాచ్ విజయవంతంగా నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపింది.


ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ భారత్, ఆస్ట్రేలియా మధ్య క్రీడా సంబంధాలను మరింత బలోపేతం చేసే చారిత్రాత్మక అడుగుగా ఈ మ్యాచ్‌ను అభివర్ణించారు. చెన్నైలో జరిగే ఈ ప్రత్యేక పోరులో గెలుపోటముల కంటే ఆట స్ఫూర్తి, ఇరు దేశాల స్నేహబంధమే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బిగ్‌బాష్ లీగ్‌ను భారత క్రికెట్ అభిమానులకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మ్యాచ్‌తో పాటు చెన్నైలో సాంస్కృతిక, చలనచిత్ర ఉత్సవాలను కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా రెండు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపారం, సాంస్కృతిక




# ఎంబాపె అరుదైన రికార్డు

## ఫ్రాన్స్ సెమీస్‌లోకి

ప్రపంచకప్ ఫుట్‌బాల్‌లో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు కిలియన్ ఎంబాపె మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్‌లో మొరాకోపై జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఫ్రాన్స్‌ను 2-0 తేడాతో విజయం దిశగా నడిపించి, వరుసగా మూడోసారి సెమీఫైనల్‌కు చేర్చాడు. మ్యాచ్‌లో ఒక గోల్ చేయడంతో పాటు మరో గోల్‌కు సహకరించిన ఎంబాపె తన పేరిట పలు రికార్డులు నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 60వ నిమిషంలో ఎంబాపె అద్భుతమైన గోల్ సాధించాడు. అనంతరం తన సహచర ఆటగాడికి గోల్ చేసేలా కీలక పాస్ ఇచ్చి జట్టు విజయానికి ప్రధాన కారణంగా నిలిచాడు. కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రపంచకప్‌లో 20 మ్యాచ్‌లు ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా కొత్త రికార్డు సృష్టించాడు. ఇదే టోర్నీలో అతనికి ఇది ఎనిమిదో గోల్ కాగా, 2018, 2022, 2026 ప్రపంచకప్‌లను కలుపుకుని మొత్తం 20 గోల్స్ పూర్తి చేసి ప్రపంచ ఫుట్‌బాల్‌లో మరో మైలురాయిని అందుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానానికి చేరువగా నిలిచాడు. ఈ విజయంతో ఫ్రాన్స్ తరఫున ప్రపంచకప్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మాజీ కెప్టెన్ హ్యూగో లోరిస్ రికార్డును ఎంబాపె సమం చేశాడు. అలాగే ప్రపంచకప్‌లో అత్యధిక విజయాలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో జర్మనీ దిగ్గజం మిరోస్లావ్ క్లోజ్ సరసన చేరాడు. నాకౌట్ దశలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచాడు. మ్యాచ్ ఆరంభంలో లభించిన పెనాల్టీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయినా, ఆ తర్వాత అసాధారణ ఆటతీరుతో జట్టును విజయపథంలో నడిపించాడు.





# సంజూ.. అన్యాయం

## ఎంపికలో భావోద్వేగమే ఎక్కువ: పార్థివ్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసిన విధానంపై మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అనుభవజ్ఞుడైన సంజూ శాంసన్‌ను పక్కనపెట్టి యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం వెనుక క్రికెట్ పరమైన ఆలోచన కంటే భావోద్వేగమే ఎక్కువగా కనిపించిందని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపిందని, సిరీస్ కోల్పోవడానికి ఇదీ ఒక కారణమని పేర్కొన్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో భారత్ ఓటమిపాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుని, భారత్‌పై తొలి ద్వైపాక్షిక టీ20 సిరీస్ విజయాన్ని నమోదు చేసింది. ఈ నేపథ్యంలో జట్టు ఎంపికపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. తొలి మ్యాచ్‌లో 14 పరుగులు, మూడో మ్యాచ్‌లో 13 పరుగులు, నాలుగో మ్యాచ్‌లో 15 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ విషయంపై మాట్లాడుతూ పార్థివ్ పటేల్, సంజూ శాంసన్‌ను పదేపదే జట్టు నుంచి తప్పించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డాడు. గత పదేళ్లకు పైగా సంజూ కెరీర్‌ను పరిశీలిస్తే అతనిలో స్థిరత్వం లోపించడం నిజమేనని, అయితే అదే కారణంతో ప్రతి సారి అతడినే పక్కనపెట్టడం న్యాయం కాదని చెప్పాడు. ఒక మ్యాచ్‌లో అద్భుతంగా ఆడితే మరో మ్యాచ్‌లో విఫలమవడం సంజూకు పెద్ద సమస్యగా మారిందని, జట్టు ఎంపికలో ఈ అంశం ప్రభావం చూపుతోందని వివరించాడు. జట్టు ఎంపికలో భావోద్వేగాలకు కాకుండా పరిస్థితులకు, ఆటగాళ్ల అనుభవానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పార్థివ్ సూచించాడు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభావంతుడైన యువ ఆటగాడేనని, భవిష్యత్తులో మంచి క్రికెటర్‌గా ఎదిగే అవకాశాలు ఉన్నప్పటికీ, ఇలాంటి కీలక సిరీస్‌లో అనుభవజ్ఞుడైన సంజూను పక్కనపెట్టడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డాడు. భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో జట్టు ఎంపిక ప్రతిసారి చర్చనీయాంశమవుతుందని పార్థివ్ పేర్కొన్నాడు. జట్టులో లేని ఆటగాడే ఉంటే ఫలితం మారేదని అభిమానులు భావించడం సహజమని చెప్పాడు. గతంలో శ్రేయస్ అయ్యర్ జట్టులో లేకపోతే అతడిని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారని, ఇప్పుడు వైభవ్‌కు అవకాశం ఇచ్చిన తర్వాత సంజూ శాంసన్ ఎందుకు లేడని ప్రశ్నిస్తున్నారని గుర్తు చేశాడు.



# శ్రీ శ్రీగా దుల్కర్ కొత్త చిత్రం

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, నటి పూజా హెగ్డే జంటగా నటిస్తున్న కొత్త చిత్రానికి చిత్రబృందం అధికారికంగా 'శ్రీ శ్రీ' అనే పేరును ప్రకటించింది. దర్శకుడు రవి నెలకుదిటి తెరకెక్కిస్తున్న ఈ ప్రేమకథా చిత్రానికి సంబంధించిన తొలి ప్రచార చిత్రాన్ని విడుదల చేయగా, అది సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ఆకట్టుకుంటోంది. కళాశాల నేపథ్యంతో రూపొందించిన తొలి ప్రచార చిత్రంలో దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే జోడీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ప్రేమ మళ్లీ చిగురిస్తుంది అనే భావాన్ని తెలియజేసే ఉపశీర్షికను కూడా చిత్రబృందం జత చేసింది. ఈ చిత్రాన్ని అందమైన ప్రేమకథగా రూపొందిస్తున్నట్లు సమాచారం. తొలి ప్రచార చిత్రం విడుదలైన వెంటనే అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.


ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తుండగా, ప్రముఖ నటుడు దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని జీవీ ప్రకాశ్ కుమార్ అందిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే కలయికలో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ అభిమానుల్లో మంచి ఆసక్తి నెలకొంది. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# మోక్షజ్ఞ తొలి సినిమాపై కొత్త చర్చ

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తేజ సినీ అరంగేట్రం కోసం అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. ఆయన తొలి సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎవరు దర్శకత్వం వహిస్తారు, ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే అంశాలు ఎప్పటికప్పుడు చర్చకు వస్తున్నాయి. గతంలో పలువురు దర్శకుల పేర్లు వినిపించినప్పటికీ అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. తాజాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికర ప్రచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించేందుకు బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. కథ ఎంపిక నుంచి చిత్రీకరణకు సంబంధించిన కీలక అంశాల వరకు ఆయన స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

# ఓటీటీలోనూ తొలి స్థానంలో 'పెద్ది'



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'పెద్ది' చిత్రం థియేటర్లలో ఘన విజయం సాధించిన తర్వాత ఇప్పుడు డిజిటల్ వేదికలోనూ అదే జోరును కొనసా గిస్తోంది. ఇటీవల ప్రముఖ ఓటీటీ వేదికలో దక్షిణాది భాషల్లో విడుదలైన ఈ చిత్రం తక్కువ సమయం లోనే దేశవ్యాప్తంగా అత్యధికంగా వీక్షించిన చిత్రాల జాబితాలో తొలి స్థానాన్ని దక్కించుకు ంది. దీంతో మరోసారి ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. థియేటర్లలో చూసే అవకాశం కోల్పోయినవారితో పాటు మరోసారి సినిమాను ఆస్వాదించా లనుకున్న అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో ఈ చిత్రాన్ని వీక్షిస్తున్నారు. ముఖ్యంగా ఓటీటీ వెర్షన్‌లో థియేటర్లలో లేని కొన్ని అదనపు సన్నివేశాలను చేర్చడంతో ప్రేక్షకుల నుంచి మరి ంత మంచి స్పందన లభిస్తోంది. ఈ కొత్త సన్ని వేశాలు కథలోని భావోద్వేగాలను మరింత బలం గా చూపించా యని సినీ అభిమానులు అభిప్రా యపడుతున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ తన నటనతో మరోసారి ప్రశంసలు అందుకోగా, జాన్వీ కపూర్ కూడా తన పాత్రలో ఆకట్టుకుంది. జగపతి బాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, కుటుంబ భావోద్వేగాలను దర్శకుడు బుచ్చిబాబు సానా సమతుల్యంగా మేళవించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.




**విజయ్ నటిస్తున్న చివరి చిత్రంగా ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా తమిళనాడు, విదేశీ మార్కెట్లలో ఈ చిత్రానికి భారీ స్థాయిలో ఆరంభ వసూళ్లు వచ్చే అవకాశముందని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి.**

# ఒకే రోజు రెండు చిత్రాల పోటీ

యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే సినీ అభిమానుల్లో ఆసక్తి పెంచుతోంది. దర్శకుడు సాయి రాజేష్ కథ, కథనం అందించిన ఈ చిత్రాన్ని నిర్మాత ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రాన్ని జులై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే అదే రోజున తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన 'జననాయగన్' కూడా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విజయ్ నటిస్తున్న చివరి చిత్రంగా ప్రచారం జరుగుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా తమిళనాడు, విదేశీ మార్కెట్లలో ఈ చిత్రానికి భారీ స్థాయిలో ఆరంభ వసూళ్లు వచ్చే అవకాశముందని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో 'చెన్నై లవ్ స్టోరీ'కి తమిళ మార్కెట్‌లో కొంత ప్రభావం ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ చిత్రం ప్రధానంగా తెలుగు ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందినందున తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ లభిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే విడుదల తేదీని మార్చే ఆలోచన ప్రస్తుతం లేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రేమకథ, భావోద్వేగాలు, వినోదంతో రూపొందిన 'చెన్నై లవ్ స్టోరీ' యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆశతో చిత్రబృందం ఉంది. అయితే 'జననాయగన్' వంటి భారీ చిత్రంతో ఒకే రోజు విడుదల కావడం ఈ సినిమాకు సవాల్‌గా మారనుంది. కాగా, ఈ రెండు చిత్రాల మధ్య జరిగే బాక్సాఫీస్ పోటీపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే విడుదల తేదీలు, పోటీకి సంబంధించిన విషయాలపై అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాల్సి ఉంది.



# ముద్దు సన్నివేశాలపై సాయి పల్లవి స్పష్టత

**చాలా మంది దర్శకులు అలాంటి సన్నివేశాల్లో నటించాలని అడిగినా తాను అంగీకరించలేదని చెప్పారు. సినిమాల్లో ముద్దు సన్నివేశాలు చేయమని ఇప్పటికీ అవకాశాలు వస్తూనే ఉంటాయని, అయితే వ్యక్తిగత విలువలకు విరుద్ధంగా అలాంటి సన్నివేశాల్లో నటించడం తనకు ఇష్టం ఉండదని సాయి పల్లవి తెలిపారు.**

తన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి సాయి పల్లవి మరోసారి తన వ్యక్తిగత విలువల గురించి చేసిన వ్యాఖ్యలతో చర్చనీయాంశంగా మారారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాల్లో ముద్దు, సన్నిహిత సన్నివేశాల్లో నటించడంపై ఆమె తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. చాలా మంది దర్శకులు అలాంటి సన్నివేశాల్లో నటించాలని అడిగినా తాను అంగీకరించలేదని చెప్పారు. సినిమాల్లో ముద్దు సన్నివేశాలు చేయమని ఇప్పటికీ అవకాశాలు వస్తూనే ఉంటాయని, అయితే వ్యక్తిగత విలువలకు విరుద్ధంగా అలాంటి సన్నివేశాల్లో నటించడం తనకు ఇష్టం ఉండదని సాయి పల్లవి తెలిపారు. ఒకవేళ తనకు జీవిత భాగస్వామి లేదా ప్రియుడు ఉంటే, కేవలం నటన కోసమే మరో వ్యక్తిని ముద్దు పెట్టుకోవడం సరైనదిగా అనిపించదని పేర్కొన్నారు. సంతోషంగా జీవించడానికి మంచి కుటుంబం, నివసించడానికి ఇల్లు, ప్రయాణానికి ఒక కారు ఉంటే చాలనేది తన నమ్మకమని ఆమె చెప్పారు. మరింత విలాసవంతమైన జీవితం కోసం తన వ్యక్తిగత సిద్ధాంతాలను వదులుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తన నటనను చూసి అవకాశం ఇస్తే తప్పకుండా నటిస్తానని, కానీ కథలో ముద్దు లేదా సన్నిహిత సన్నివేశాలు తప్పనిసరి అయితే తన స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకోవచ్చని వెల్లడించారు. సాయి పల్లవి వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు దారితీశాయి.

# తెలంగాణ కథల వైపు

## మొగ్గు చూపుతున్న టాలీవుడ్!



తెలుగు సినీ పరిశ్రమలో తెలంగాణ నేటివిటీకి ప్రాధాన్యం పెరుగుతోంది. ఒకప్పుడు నగర, గ్రామీణ నేపథ్య కథలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన దర్శకులు ఇప్పుడు తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలిని ప్రతిబింబించే కథలపై దృష్టి సారిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల విడుదలైన పలు చిత్రాలు విజయవంతం కావడంతో ఈ తరహా కథలపై మరింత ఆసక్తి నెలకొంది. తెలంగాణ నేపథ్యంలో రూపొందిన పలు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందడంతో పాటు వాణిజ్యపరంగానూ మంచి ఫలితాలు సాధించాయి. తెలంగాణ సంస్కృతిని సహజంగా ఆవిష్కరించిన ఈ చిత్రాలకు ప్రేక్షకులు విశేష స్పందన ఇవ్వడంతో నిర్మాతలు, దర్శకులు కూడా ఇదే తరహా కథలను ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. థియేటర్లతో పాటు డిజిటల్ వేదికల్లో కూడా తెలంగాణ నేపథ్యంలో రూపొందిన చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తోందని సినీ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం చిన్న చిత్రాల నుంచి అగ్ర హీరోల సినిమాల వరకు తెలంగాణ నేపథ్యంలో సాగే కథలపై చర్చలు జరుగుతున్నాయని సమాచారం. గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే కథలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకుంటున్నాయని, అందుకే దర్శకులు సహజత్వానికి పెద్దపీట వేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467